సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 81 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 11-06-2026


★రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిన 800 కంపెనీలు

★ఎంఓయూల అమలుకు ప్రత్యేక నోడల్ అధికారులు... జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక బాధ్యతలు

★ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో మారుతోన్న ఏపీ ముఖ చిత్రం

★అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

★ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

★ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

★ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థలను మరింత బలోపేతం చేస్తోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

★ఆయా విభాగాల మధ్య సమన్వయం పెరిగి, ప్రజలకు సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్ట్‌కు

# కేంద్ర కేబినెట్ ఆమోదం.. సీఎం హర్షం

**చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎంఓయూల ఛేజింగ్**

**రాష్ట్రానికి వరదలా పెట్టుబడులు...**

**ప్రాసెస్ లోకి వచ్చిన 68 శాతం ఎంఓయూలు**

**పెట్టుబడుల సాకారానికి నిత్యం కేంద్రంతో సంప్రదింపులు**



అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థలను మరింత బలోపేతం చేస్తోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆయా విభాగాల మధ్య సమన్వయం పెరిగి, ప్రజలకు సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ప్రోత్సాహకంగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. రాజధాని నగరానికి అవసరమైన పరిపాలనా మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని మిగతా 2లో

### కదిరి పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామివారి

## కోనేరు నిర్మాణంలో కోట్లు కొట్టేశారు



❄బీజేపీ సీనియర్ నేత యస్. విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నేత బైరవ ప్రసాద్, తెలుగుదేశం నేత నాగేంద్ర ప్రసాద్ మరియు సోమ్లా నాయక్ మాట్లాడారు.

❄కోనేరు రిపేర్ల పేరుతో రెండు దశల్లో దాదాపు రూ. 6 కోట్ల బిల్లులు దోచేశారని ఆరోపణ.

బీజేపీ సీనియర్ నేత యస్. విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నేత బైరవ ప్రసాద్, తెలుగుదేశం నేత నాగేంద్ర ప్రసాద్ మరియు సోమ్లా నాయక్ మాట్లాడారు.కోనేరు రిపేర్ల పేరుతో రెండు దశల్లో దాదాపు రూ. 6 కోట్ల బిల్లులు దోచేశారని ఆరోపణ.దేవాదాయ శాఖ అధికారులు బినామీ కాంట్రాక్టర్ల అవతారం ఎత్తారు.గత 6 నెలల్లో పూర్తి చేయాల్సిన పనిని 6 సంవత్సరాలుగా చేస్తున్నారుగుడిలో అదనపు నిర్మాణాల పేరుతో కోట్లాది రూపాయలను నామినేషన్ పేరుతో నిత్యం దోచేశారు.వరదలు వచ్చినప్పుడు మిగతా 2లో

## ప్రమాదం దురదృష్టకరం : బొత్స సత్యనారాయణ



⌘స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదం వెనుక కుట్ర కోణం దాగుందని, సంస్థ ప్రైవేటీకరణ కుట్రలతోనే ఉక్కు కర్మాగారంలో ప్రమాదాలు జరుగుతున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో-- ఆర్డినేటర్ కురసాల కన్నబాబు అన్నారు

⌘కార్మికుల ప్రాణాలతో చంద్రబాబు కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు.

స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదం వెనుక కుట్ర కోణం దాగుందని, సంస్థ ప్రైవేటీకరణ కుట్రలతోనే ఉక్కు కర్మాగారంలో ప్రమాదాలు జరుగుతున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో-- ఆర్డినేటర్ మిగతా 2లో

## రెండు వారాల్లో కీలక ప్రకటన: ట్రంప్

●అమెరికా అధ్యక్షుడ్ని డొనాల్డ్ ట్రంప్ మరోసారి రెచ్చిపోయారు.

●అమెరికా హెలికాప్టర్ అపాచీపై దాడి చేసింది ఇరాన్ అని ఆరోపించారు.

● ఈ ఘటనపై ఎట్టిపరిస్థితుల్లో ప్రతీకారం తీర్చుకొని తీరుతామని ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు.



వాషింగ్టన్, డీసీ: అమెరికా అధ్యక్షుడ్ని డొనాల్డ్ ట్రంప్ మరోసారి రెచ్చిపోయారు.అమెరికా హెలికాప్టర్ అపాచీపై దాడి చేసింది ఇరాన్ అని ఆరోపించారు. ఈ ఘటనపై ఎట్టిపరిస్థితుల్లో మిగతా 2లో

## ఆ పరిస్థితికి సిద్ధంగా ఉండాలి"

●పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ప్రమాదకర దశకు చేరుకుంటున్నాయా. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీసుకున్న సంచలన నిర్ణయం అవుననే అంటోంది.

●"అమెరికా మద్దతు లేకుండానే ఇరాన్‌ను ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావొచ్చు.



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ప్రమాదకర దశకు చేరుకుంటున్నాయా. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీసుకున్న సంచలన నిర్ణయం అవుననే అంటోంది. మిగతా 2లో

## ఐర్లాండ్‌లో చెలరేగిన అల్లర్లు: కత్తిపోట్ల ఘటనతో..

● ఉత్తర ఐర్లాండ్ రాజధాని బెల్‌ఫాస్ట్‌లో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఒక స్థానిక వ్యక్తిపై సుడాన్ దేశానికి చెందిన శరణార్థి జరిపిన కత్తిపోట్ల దాడి.. నగరంలో భారీ ఎత్తున వలస వ్యతిరేక అల్లర్లకు దారితీసింది.

●పరిస్థితి చేయిదాటిపోవడంతో అల్లర్లను అదుపు చేయడానికి పోలీసులు రంగంలోకి దిగి, దీనిని ఒక 'తీవ్రమైన సంక్షోభ పరిస్థితి'గా ప్రకటించారు.



బెల్‌ఫాస్ట్: ఉత్తర ఐర్లాండ్ రాజధాని బెల్‌ఫాస్ట్‌లో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఒక స్థానిక వ్యక్తిపై సుడాన్ దేశానికి చెందిన శరణార్థి జరిపిన కత్తిపోట్ల దాడి.. మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్ యాజమాన్యం బాధ్యతారాహిత్యం, కక్కుర్తి వల్ల కార్మికులు ప్రాణాలు కోల్పోయారు

**'విశాఖలో లోకేష్, పవన్ కళ్యాణ్ తీరు అమానుషం'**

❄విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఇప్పటికే 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు

❄మరికొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు

❄22 మంది చేయాల్సిన పనిని కేవలం 11 మందితో చేయించడం వల్లే ఈ ప్రమాదం జరిగింది



మచిలీపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో కార్మికులు ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయిన సమయంలో, బాధితులను ఓదార్చాల్సిన రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, పవన్ కళ్యాణ్ మానవత్వం మరచి రాజకీయ వ్యాఖ్యలకు దిగారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ మిగతా 2లో

## మోదీ అధ్యక్షతన ఎన్డీఏ నేతల కీలక భేటీ



సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన నెహ్రూ రికార్డును అధిగమించిన మోదీ

ఎన్నికైన ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకుని అరుదైన ఘనత

ప్రజాసేవే సుపరిపాలనకు అసలైన పరీక్ష అని 'ఎక్స్'లో పేర్కొన్న ప్రధాని

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన భారత మండపంలో ఎన్డీఏ నేతలు మిగతా 2లో

### వాళ్ల ఉత్సాహంగా ఉన్నప్పుడు..

# వారి కోసం పనిచేయొద్దా?

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు**

●లెజెండరీ డైరెక్టర్ భారతీరాజా మృతి.. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్!

●జనసేన పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

●తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారు..కేడర్ ఉందని పేర్కొన్నారు.



జనసేన పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారు..కేడర్ ఉందని పేర్కొన్నారు. మిగతా 2లో

### ఏపీలో తక్కువ జనాభా అయినా

## నిధుల్లో టాప్ 3లో ఏపీ



❖తక్కువ జనాభా ఉన్నప్పటికీ కేంద్ర నిధుల వాటాలో ఏపీ దేశంలోనే మూడో స్థానంలో ఉందని వెల్లడి

❖ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి రూ.7,700 కోట్లు అందాయన్న కేంద్ర మంత్రి

❖అమరావతిలో కేంద్ర ప్రభుత్వ భవనాల నిర్మాణం మూడేళ్లలో పూర్తవుతుందని వెల్లడి

తక్కువ జనాభా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో మిగతా 2లో

➤విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం జరిగితే ప్రభుత్వం స్పందించిన తీరు దారుణంగా ఉందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు.

➤విశాఖ స్టీల్ ప్లాంట్ జరిగిన ప్రమాద బాధిత కుటుంబాలను, ఆసుపత్రిలో చికిత్సపొందు తున్న బాధితులను బుధవారం వైసీపీ నాయకులతో కలిసి పరామర్శించారు.

➤బాధితులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చూపుతుందని విమర్శించారు

➤వైసీపీ హయాంలో బాధితులకు వెంటనే కోటి రూపాయల పరిహారాన్నిఅందించిన విషయాన్ని గుర్తు చేశారు.

➤కూటమి ప్రభుత్వం బాధితులకు కోటి ప్రకటించి బాధిత కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

➤విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్)లో ఇటీవల జరిగిన పేలుడు ప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

➤మృతుల కుటుంబాలను పరామర్శించి, క్షతగాత్రుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

### విశాఖ స్టీల్‌ప్లాంట్ బాధితులపై

# కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం

**మానవత్వం చూపించాల్సిన చోట అమానవీయంగా ప్రవర్తిస్తారా?**

**లోకేశ్ అసలు మనిషేనా?**

**కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రమాదం**



అమరావతి : విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం జరిగితే ప్రభుత్వం స్పందించిన తీరు దారుణంగా ఉందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బాధితులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చూపుతుందని విమర్శించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ జరిగిన ప్రమాద బాధిత కుటుంబాలను, ఆసుపత్రిలో మిగతా 2లో

### నెహ్రూ కంటే అత్యధిక కాలం

## ప్రధానిగా నరేంద్ర మోదీనే



▶▶దేశంలో ఎన్నికైన ప్రధాన మంత్రుల్లో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన వ్యక్తిగా మోదీ రికార్డు నెలకొల్పడం నవ భారత ఆవిష్కరణకు శుభ సూచికగా ఆరోగ్య మంత్రి సత్యకుమార్ కొనియాడారు.

▶▶ఆయన నాయకత్వంలో దేశంలో పలు రంగాల్లో అనూహ్యమైన, సానుకూలమైన, ప్రజోపయోగకరమైన మార్పులు సంభవించాయని ఓ ప్రకటనలో కొనియాడారు. మిగతా 2లో

# రెండు వారాల్లో కీలక ప్రకటన: ట్రంప్

ప్రతీకారం తీర్చుకొని తీరుతామని ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. అయితే ఈ ఘటనపై ఇరాన్ ఇంకా స్పందించలేదు. ప్రస్తుతం పశ్చిమాసియా యుద్ధం మరోసారి తీవ్ర స్థాయికి చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బుధవారం బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ డ్రోన్, క్షిపణి దాడులు చేసింది. అమెరికా స్థావరాలపై మొత్తం 21పైగా దాడులు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాలు, నిఘా రాడార్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా గతంలో జరిపిందని దానికి ప్రతిచర్యగా ఈ అటాక్ చేసినట్లు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. అయితే డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ దాడులపై గుర్రుగా ఉన్నారు. హర్మూజ్ జలసంధి సమీపంలో అమెరికాకు చెందిన అపాచీ హెలికాప్టర్‌ను కూల్చివేసింది. ఇరాన్ అని దానికి ఎట్టిపరిస్థితుల్లో ప్రతీకారం తీర్చుకొని తీరుతామన్నారు. యుద్ధంలో అమెరికా తన అధిపత్యాన్ని కొనసాగిస్తోందని మరో రెండు వారాల్లో ఇరాన్‌పై సంపూర్ణ విజయం ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# ఆ పరిస్థితికి సిద్ధంగా ఉండాలి"

ఇకపై అమెరికా మద్దతు ఇచ్చినా.. ఇవ్వకపోయినా ఇరాన్‌పై దాడులు కొనసాగించాలని ఆయన నిర్ణయించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో.. మరికొన్ని గంటల్లో ఇరాన్‌పై దాడి చేయబోతున్నామని అమెరికా ముందుగానే ఇజ్రాయెల్‌కు సమాచారం ఇచ్చినట్లు సమాచారం అందుతోంది. శ్చిమాసియా సంక్షోభంపై జరిగిన తాజా కేబినెట్ సమావేశంలో నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేసినట్లు ఇజ్రాయెల్ మీడియా వెల్లడించింది. "అమెరికా మద్దతు లేకుండానే ఇరాన్‌ను ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావొచ్చు. ఆయుధాల కొరత, అంతర్జాతీయ ఒత్తిడి, దౌత్యపరమైన ఒంటరితనం వంటి మూల్యాలు చెల్లించాల్సి వచ్చినా.. ఆ పరిస్థితికి సిద్ధంగా ఉండాలి" అని ఆయన కేబినెట్ వర్గాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అయితే అలాంటి పరిస్థితి రావడం తనకు ఇష్టం లేదని.. కానీ అవసరమైతే అందుకు వెనుకాడబోమని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇదే సమావేశంలో.. అమెరికా-ఇరాన్ డీల్ ప్రతిపాదనలపై ఇజ్రాయెల్ సైన్యాధ్యక్షుడు ఎయాల్ జమీర్ ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం అందుతోంది. ప్రస్తుతం చర్చలో ఉన్న ఏ ఇరాన్ ఒప్పందమైనా.. ఇజ్రాయెల్ భద్రతా ప్రయోజనాలకు అనుకూలంగా కనిపించడం లేదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా.. పశ్చిమాసియా ఉద్రిక్తతలు మిత్రదేశాలైన అమెరికా-ఇజ్రాయెల్ మధ్య విబేధాలకు కారణం అవుతున్నాయి.

## ఐర్లాండ్‌లో చెలరేగిన అల్లర్లు: కత్తిపోట్ల ఘటనతో..

నగరంలో భారీ ఎత్తున వలస వ్యతిరేక అల్లర్లకు దారితీసింది. సోషల్ మీడియాలో ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు వైరల్ కావడంతో ఆగ్రహోదగ్రులైన స్థానికులు వీధుల్లోకి వచ్చి, వలసదారులను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడ్డారు. పరిస్థితి చేయిదాటిపోవడంతో అల్లర్లను అదుపు చేయడానికి పోలీసులు రంగంలోకి దిగి, దీనిని ఒక 'తీవ్రమైన సంక్షోభ పరిస్థితి'గా ప్రకటించారు. బెల్‌ఫాస్ట్‌లోని కిన్నైర్డ్ ఎవెన్యూలో సోమవారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఈ దారుణం జరిగింది. స్టీఫెన్ ఓగిల్వీ (44) అనే స్థానిక వ్యక్తిపై 30 ఏళ్ల సుడాన్ శరణార్థి కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో ఓగిల్వీ ముఖం, మెడ, వీపు, కళ్ల భాగంలో తీవ్రమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. బుధవారం అతడిని కోర్టులో హాజరుపరచనున్నారు. నడిరోడ్డుపై జరిగిన ఈ భీభత్సానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో ప్రత్యక్షం కావడంతో ప్రపంచవ్యాప్త రైట్-వింగ్ నేతలు తీవ్రంగా స్పందించారు. బ్రిటీష్ నేత జేమ్స్ రాబిన్సన్ ఈ వీడియోను ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకుంటూ నిరసనలకు పిలుపునిచ్చారు. ఎలాన్ మస్క్ సైతం ఈ వీడియోను రీపోస్ట్ చేస్తూ, నిరసనలు జరగబోయే ప్రాంతాల వివరాలను పంచుకోవడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. ముసుగులు ధరించిన నిరసనకారులు శరణార్థుల ఇళ్లపై రాళ్లు, ఇటుకలతో దాడులు చేస్తూ 'స్థానిక ఇళ్లు స్థానికులకే' అంటూ గోడలపై నినాదాలు రాశారు. ఈ వలస వ్యతిరేక ప్రదర్శనలు కాస్తా హింసాత్మకంగా మారడంతో బెల్‌ఫాస్ట్ వీధులు రణరంగాన్ని తలపించాయి. నిరసనకారులు వలసదారుల ఇళ్లను, వాహనాలను తగులబెట్టారు. ఒక మిడిల్ ఈస్టర్న్ సూపర్‌మార్కెట్‌కు కూడా నిప్పు పెట్టారు. ప్రాణభయంతో వలసదారులు తమ ఇళ్లను వదిలి పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉత్తర ఐర్లాండ్ న్యాయశాఖ మంత్రి లాంగ్ ఈ హింసాకాండను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజలంతా సంయమనంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు.

## కదిరి పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామివారి

# కోనేరు నిర్మాణంలో కోట్లు కొట్టేశారు

చేశారని తప్పుడు బిల్లులు తో నిధులు దుర్వినియోగం చేశారు .6 సంవత్సరాలుగా కోనేరు పనులు పూర్తి చేయకుండా అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై భక్తుల కానుకల రూపంలో వచ్చిన కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని ఆరోపణ .ఆలయం చుట్టూ దేవుడి ఆస్తులు కబ్జా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు దీని కారణంగా ఈ మధ్య వచ్చిన వర్షం నీరు ప్రధాన ఆలయం లోకి చేరింది. సమాచార హక్కు చట్టం క్రింద 10 మంది భక్తులకు వివరాలు అడిగారు, ఇవ్వడం లేదని ఆరోపించారు. దేవుడి నైవేద్యం, ప్రసాదం పంపిణీ విషయంలో కూడా ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్. త్వరలోనే ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కదిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ సీనియర్ నేత ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నేత బైరవ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నేతలు నాగేంద్ర ప్రసాద్ మరియు సోమ్లా నాయక్ మాట్లాడుతూ, కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయ కోనేరు నిర్మాణం మరియు అభివృద్ధి పనుల్లో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. కోనేరు మరమ్మతుల పేరుతో రెండు దశల్లో దాదాపు రూ. 6 కోట్ల మేర బిల్లులు దోచుకున్నారని వారు ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు బినామీ కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఆరు నెలల్లో పూర్తి కావాల్సిన కోనేరు పనులు ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటికీ పూర్తికాలేదని పేర్కొన్నారు.

# ప్రమాదం దురదృష్టకరం : బొత్స సత్యనారాయణ

కురసాల కన్నబాబు అన్నారు. కార్మికుల ప్రాణాలతో చంద్రబాబు కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. స్టీల్‌ప్లాంట్ నుంచి సమర్థులైన అధికారులను బదిలీ చేయడం వల్లనే భారీ ప్రమాదం జరిగిందని, ఇకనైనా సంస్థలో ఉద్యోగుల తొలగింపును ఆపాలని కోరారు. విశాఖ కేజీహెచ్‌లో మృతుల కుటుంబ సభ్యులను మంగళవారం వైఎస్సార్‌సీపీ నేతలు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రమాదంలో దుర్మరణం చెందిన కార్మికుల కుటుంబాలకు ఎల్జీ పాలిమర్స్ తరహాలో రూ.కోటి చొప్పున పరిహారమివ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగమివ్వాలని డిమాండ్ చేశారు. ఆ పరిహారం కోసం వైఎస్సార్‌సీపీ రాజీ లేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రమాద బాధితులను ఓదార్చడానికి, వారికి అండగా నిలబడడానికి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం విశాఖ వస్తున్నారని చెప్పారు. వేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను వైఎస్ జగన్ పరామర్శించి, అనంతరం ప్లాంట్ యూనియన్ నేతలతో మాట్లాడతారని మాజీ మంత్రి కురసాల కన్నబాబు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, కార్మిక నాయకుడు మంత్రి రాజశేఖర్, పార్టీ నేత రవిరెడ్డి పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన భారీ ప్రమాదం అత్యంత దురదృష్టకరం. ఈ దుర్ఘటనలో ఇప్పటికే 8 మంది కార్మికులు దుర్మరణం చెందగా, సెవెన్‌హిల్స్ ఆస్పత్రిలో 90 శాతం కాలిన గాయాలతో ఉన్న మరో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.

## ఏపీలో తక్కువ జనాభా అయినా నిధుల్లో టాప్ 3లో ఏపీ

నిలిచిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, రాష్ట్రానికి లభిస్తున్న ప్రత్యేక ప్రయోజనాల వల్లే ఈ స్థాయిలో నిధులు మంజురవుతున్నాయని వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+రూ) కింద ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటి వరకు రూ.7,700 కోట్లు అందాయని పెమ్మసాని వెల్లడించారు. అలాగే, రాష్ట్ర రాజధాని అమరావతిలో కీలక భవనాల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వ రాబోయే మూడేళ్లలో పూర్తి చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా, నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించనుందని ఆయన పేర్కొన్నారు. అమరావతి క్యాపిటల్ నిర్మాణం, సెంట్రల్ సెక్రటేరియట్, ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. ఈ అంశాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపీ అభివృద్ధిని వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నెహ్రూ కంటే అత్యధిక కాలం ప్రధానిగా నరేంద్ర మోదీనే

దేశంలో ఎన్నికైన ప్రధాన మంత్రుల్లో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన వ్యక్తిగా మోదీ రికార్డు నెలకొల్పడం నవ భారత ఆవిష్కరణకు శుభ సూచికగా ఆరోగ్య మంత్రి సత్యకుమార్ కొనియాడారు. ఆయన నాయకత్వంలో దేశంలో పలు రంగాల్లో అనూహ్యమైన, సానుకూలమైన, ప్రజోపయోగకరమైన మార్పులు సంభవించాయని మంగళవారం ఓ ప్రకటనలో కొనియాడారు. '2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు దేశంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులతో నైరాశ్యానికి గురై.. సమర్థ నాయకుడి కోసం ఎదురుచూసిన ప్రజలు.. ఆ ఎన్నికల్లో నరేంద్ర మోదీని స్పష్టమైన మెజారిటీతో గెలిపించారు. వారు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సమర్థ నాయకత్వం, సుపరిపాలన, సంస్కరణలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పటిష్ఠ అమలు ద్వారా మరో రెండుసార్లు మోదీ ప్రధానిగా ఎన్నిక కావడం విశేషం. వికసిత్ భారత్ లక్ష్యంగా దేశాన్ని నడిపిస్తున్న ప్రధానిని ప్రజలు మరింతగా ఆదరిస్తున్నారు' అని తెలిపారు.

# అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్ట్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం.. సీఎం హర్షం

వివరించారు. ఒకే చోట అనేక కేంద్ర కార్యాలయాలు ఉండటంతో పని తీరులో వేగం, సౌలభ్యం పెరుగుతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సుస్థిరమైన, ఆధునిక ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు ఇది మరో కీలక మైలురాయి అని అభివర్ణించారు. ఏపీలో ప్రపంచ స్థాయి ప్రజా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం నుంచి అందుతున్న మద్దతుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రం శరవేగంగా మారుతోంది. రెండేళ్లల్లో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి సీఎం చంద్రబాబు పారిశ్రామిక విధానంలో తన స్టైల్ మార్చారు. గతానికి భిన్నంగా వెళ్లడం మొదలు పెట్టారు. 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అవలంభించింది. ఆ స్పీడుతోనే నాడు కొన్ని కీలక పెట్టుబడులు తెచ్చింది. కియా కార్ల కంపెనీని తెచ్చి ఉమ్మడి అనంతపురం జిల్లా.. ప్రత్యేకించి పెనుకొండ ప్రాంతం రూపు రేఖలు మార్చింది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. దీంట్లో భాగంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి.. భారీ స్థాయిలో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. గత రెండేళ్ల కాలంలో సుమారు 800 కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని కనబరిచాయి. ప్రస్తుతం రెండేళ్ల కాలంలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ఆసక్తి కనబరిస్తే.. వీటి ద్వారా సుమారు 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. వీటిల్లో రూ. 21.64 లక్షల కోట్ల పెట్టుబడులు వివిధ ఎంఓయూల ద్వారానే వస్తున్నాయి. 2025 ఏడాదిలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలతో పాటు... వివిధ వేదికల మీద.. వివిధ సందర్భాల్లో కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కలిపి మొత్తంగా రూ. 21.64 లక్షల కోట్లుగా ఉంటే.. వీటి ద్వారా 21.20 లక్షల ఉద్యోగాలు రానున్నాయి.

రికార్డు స్థాయిలో పెట్టుబడులు... పర్ఫెక్ట్ మానిటరింగ్

"ఆంధ్రప్రదేశ్ ఈజ్ బ్యాక్" అనే నినాదం ఇప్పుడు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం వైపు చూడటానికే భయపడి, పెట్టుబడులు వెనక్కి తీసుకుని పారిపోయిన కంపెనీలు... నేడు ఏపీ వైపు క్యూ కడుతున్నాయి. ఎంఓయూలు కుదుర్చుకోవడం.. ఆ తర్వాత వాటిని పక్కన పెట్టేయడమనేది గతంలో జరిగిన వ్యవహారం. ఆ విధానానికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. ఎంఓయూల విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. కుదుర్చుకున్న ఎంఓయూలను నిరంతరం మానిటర్ చేసేందుకు ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా... కుదిరిన ప్రతి ఒప్పందాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, కంపెనీలు క్షేత్రస్థాయిలోకి వచ్చేలా ప్రభుత్వం చేస్తున్న 'ఛేజింగ్' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, పారిశ్రామిక శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అంటే ఏమిటో ఏపీ దేశానికి కళ్లకు కట్టినట్టు చూపిస్తోంది. ఫలితంగానే దేశానికి వచ్చిన ఖీణ×ల్లో 25.3 శాతం ఖీణ×లు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చాయి. పెట్టుబడుల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం అధికారులకు ప్రత్యేకంగా అప్పగించింది. కేవలం అధికారులుగా కుర్చీలకే పరిమితం కాకుండా... ప్రభుత్వం తరపున మార్కెటింగ్ మేనేజర్లుగా మారి పారిశ్రామికవేత్తల వెంట పడాలి.. వారి సమస్యలను పరిష్కరించి పరిశ్రమలు స్థాపించేలా చూడాలని సీఎం చంద్రబాబు నిరంతరం అధికారులకు నిర్దేశిస్తూ ఉంటారు. ఎంఓయూల అమలుకు మూడు రీజియన్లకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించడంతో పాటు, జిల్లా కలెక్టర్లకు నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించారు. ఎంఓయూల విషయంలో దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా నిరంతరం ఛేజింగ్ చేస్తుండడం వల్లే వల్లే అతి తక్కువ కాలంలోనే కంపెనీలు సాకారమవుతున్నాయి.

36 రోజుల్లోనే 'ఆమ్నా'.. గూగుల్ కోసం నిబంధనల మార్పు

పెట్టుబడులు, పరిశ్రమలను గ్రౌండ్ చేసే విషయంలో ప్రభుత్వ వేగానికి, పట్టుదలకు ఈవీజూ ప్రాజెక్టే నిలువెత్తు నిదర్శనం. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో అడుగుపెట్టి పనులు ప్రారంభించింది. ఆమ్నా విషయంలోనే కాదు.. ఇదే వేగంతో... కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, ప్రత్యేక ఫోకస్ పెట్టడం ద్వారా దిగ్గజ సంస్థలన్నీ ఏపీ వైపు చూస్తున్నాయి. ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడం కోసం ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చర్చించి.. అవసరమైన మేరకు నిబంధనల్లోనే కీలక మార్పులు చేసేందుకు అంగీకరించేలా కేంద్రాన్ని ఒప్పించారు. అలాగే ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా స్లర్రీ పైప్ లైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని సీఎం చంద్రబాబు ఒప్పించగలిగారు. ఈ విధంగా ఏపీలో పారిశ్రామికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిత్యం సంప్రదింపులు జరుపుతూనే ఉంది. తద్వారా ఏపీకి మరిన్ని పెట్టుబడులు వచ్చేందుకు.. కంపెనీలు ఎస్టాబ్లిష్ చేసేందుకు మార్గాన్ని కల్పిస్తోంది. ఏపీకి పొరుగునున్న రాష్ట్రాలను కాదని ఏపీకి కంపెనీలు క్యూ కట్టడం ఆయా రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో పెట్టుబడుల విషయంలో నాయుడు గిరీ అంటూ జాతీయ పత్రికల్లో వచ్చిన కథనాలు ఆయా రాష్ట్రాల్లో చర్చకు దారి తీస్తున్నాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ తమిళనాడును కాదని ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడంతో తమిళనాడులో జరిగిన చర్చే దీనికి నిదర్శనం.

**ఎంఓయూల సాకారమిలా...**

గతంలో లక్షల కోట్ల ఎంఓయూలు అంటూ ప్రచారం జరిగి.. క్షేత్రస్థాయిలో రూపాయి పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రూ. 21.64 లక్షల కోట్ల మొత్తం ప్రతిపాదిత పెట్టుబడుల్లో గణనీయమైన పురోగతి కన్పిస్తోంది. ఇప్పటికే ప్రాసెస్ లోకి వచ్చిన ఎంఓయూలు 68.02 శాతంగా ఉన్నాయి... డీపీఆర్ సబ్మిషన్ నుంచి గ్రౌండింగ్ దశ వరకు చేరిన ఎంఓయూలు 60.44 శాతంగా ఉంటే... భూ కేటాయింపులు దశను పూర్తి చేసుకున్న ఎంఓయూలు 21.39 శాతంగా ఉన్నాయి. మొత్తం పెట్టుబడుల్లో అతి తక్కువ కాలంలో మిగిలిన 68 శాతానికి పైగా పెట్టుబడులు ఇప్పటికే ప్రాసెస్ లోకి కీలక పరిణామంగా చెప్పవచ్చు. పెట్టుబడులను ఆకర్షించేలా పాలసీలు రూపొందిస్తూ ముందుకు వెళ్తుండడంతో ఏపీపై పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం పెరిగింది. అధికారుల్లో జవాబుదారీతనం కూడా పెరగడంతో జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వర్గాల్లో "ఏపీ ఈజ్ బ్యాక్" అనే చర్చ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ యువతకు లక్షలాది ఉద్యోగాలు రావడం ఖాయమనే అభిప్రాయం వివిధ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ బాధితులపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం

చికిత్సపొందు తున్న బాధితులను బుధవారం వైసీపీ నాయకులతో కలసి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాధితులకు కేంద్రమే పరిహారం ప్రకటించగా రాష్ట్రం ఇంకా ప్రకటించలేదని అన్నారు. వైసీపీ హయాంలో బాధితులకు వెంటనే కోటి రూపాయల పరిహారాన్నిఅందించిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం బాధితులకు కోటి ప్రకటించి బాధిత కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించవద్దని తాము అధికారంలో ఉన్నప్పుడు రెండుసార్లు ప్రధానికి లేఖలు రాశామని తెలిపారు. దాని ఫలితంగానే ఉక్కు ప్రైవేటీకరణ ఆగిపోయిందని అన్నారు. కూటమి పాలనలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందని, నాలుగు నెలల జీతాలు చెల్లించలేదని విమర్శించారు. ప్రమాదంలో 9 మంది చనిపోవడం, మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండడం బాధాకరమని జగన్ పేర్కొన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్)లో ఇటీవల జరిగిన పేలుడు ప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం విశాఖలో పర్యటించిన ఆయన.. మృతుల కుటుంబాలను పరామర్శించి, క్షతగాత్రుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జూన్ 8న జరిగిన ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది కార్మికులు మరణించగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదానికి ప్రస్తుత టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని జగన్ ఆరోపించారు. భద్రతా ప్రమాణాలు, నిర్వహణ, కార్మిక సంక్షేమాన్ని విస్మరించడం వల్లే ఈ ఘోరం జరిగిందని విమర్శించారు. ద్రవరూప లోహాన్ని తరలిస్తున్నప్పుడు నాణ్యత లోపాలు లేదా కార్యాచరణ సమస్యల వల్ల పేలుడు సంభవించిందని ఆయన పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గత రెండున్నరేళ్లలో ప్లాంట్‌లో కార్మికుల సంఖ్య 28 వేల నుంచి 16 వేలకు తగ్గిపోవడం వల్ల మిగిలిన సిబ్బందిపై తీవ్ర పనిభారం పడిందని జగన్ గుర్తుచేశారు. కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఆలస్యమవుతున్నాయని, వాటిని ఉత్పత్తి లక్ష్యాలతో ముడిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, క్వార్టర్స్ కరెంట్ ఛార్జీలను 50 పైసల నుంచి రూ. 8.5కు పెంచి కార్మికులను ఖాళీ చేయించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ప్లాంట్ కోసం ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీని ప్లాంట్ నిర్వహణ, భద్రతకు కాకుండా వీఆర్ఎస్, జీఎస్టీ బకాయిలకే వాడేశారని విమర్శించారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బాధితులకు తగిన న్యాయం చేయాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికుల పరిస్థితిపై అందరూ ఆలోచించాల్సిన తరుణం వచ్చిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఇక్కడి కార్మికులకు తొలి నుంచి అండగా నిలిచింది వైఎస్సార్‌సీపీనేనని.. ఇప్పుడు కూటమి పాలనలో వాళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అన్నారాయన. బుధవారం సెవెన్‌హిల్స్ ఆస్పత్రిలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ ప్రమాదం బాధాకరం. ప్రమాదంలో 9 మంది చనిపోయారు. గాయపడ్డ ఐదుగురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. 95 శాతం కాలిన గాయాలతో ఒకరు చికిత్స పొందుతున్నారు అని ఆయన అన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో కార్మికుల పరిస్థితి ఎలా ఉంది?.. కూటమి హయాంలో ఎలా ఉందో గమనించాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ అడ్డుకుంది. ఈ విషయంలో గట్టిగా పోరాటం చేశాం. ప్రైవేటీకరణ వద్దని ప్రధాని మోదీకి రెండు లేఖలు రాశాం.(2021 ఫిబ్రవరి 6, మార్చి 9న రాసిన నాటి లేఖలను ఆయన చదివి వినిపించారు). ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం కూడా చేశాం అని గుర్తు చేశారాయన. మా ప్రభుత్వం దిగిపోయే నాటికి 28 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. కానీ, ఈ రెండేళ్లలో 10,500 మందిని తొలగించారు. 6,500 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. వీఆర్ఎస్ పేరుతో 1,800 మందిపై ఒత్తిడి చేశారు. మొత్తంగా.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సంఖ్యను 16 వేలకు కుదించారు. కూటమి హయాంలో.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉంది. నాలుగు నెలల జీతాలు బకాయిలు పెట్టారు. ఉద్యోగుల జీతాలకు ప్రొడక్షన్‌కు లింకు పెట్టారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఉద్యోగుల క్వార్టర్స్‌లో యూనిట్ విద్యుత్‌కు 50 పైసలే చార్జ్ చేసేవాళ్లం. కూటమి వచ్చాక యూనిట్‌కు రూ. 8.50పైసలకు పెంచారు. ఉద్యోగుల్ని క్వార్టర్స్‌ను వదిలిపోయేలా చేశారు. బోనస్, మెడికల్ ఫెసిలిటీస్ ఏం లేవు. ప్యాకేజీ ఇచ్చామని కూటమి పెద్దలు చెబుతున్నారు. అది మెయింటెనెన్స్ కోసం కాదు.. బలవంతంగా బయటకు పంపేందుకు ఇచ్చిన ప్యాకేజీ. ఉద్యోగుల బాగోగుల కోసం ఏ ప్యాకేజీ ఇవ్వలేదు అని వైఎస్ జగన్ అన్నారు.

## స్టీల్ ప్లాంట్ యాజమాన్యం బాధ్యతారాహిత్యం, కక్కుర్తి వల్ల కార్మికులు ప్రాణాలు కోల్పోయారు

కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని తీవ్రంగా ఆక్షేపించారు. యాజమాన్యం నిర్లక్ష్యం, సిబ్బంది కోతలు, కేంద్ర ప్రభుత్వ విధానాలే ప్రమాదానికి కారణమని ఆయన ఆరోపించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతను విస్మరించి రాజకీయ ప్రచారంలో నిమగ్నమైందని విమర్శించారు. మచిలీపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ధ్వజమెత్తారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఇప్పటికే ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. వాస్తవానికి 22 మంది చేయాల్సిన పనిని కేవలం 11 మందితో చేయించడంతో పాటు, గత రెండేళ్లుగా వీఆర్ఎస్ పేరుతో అనుభవజ్ఞులైన కార్మికులను ఇంటికి పంపివేయడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉత్పత్తి సామర్థ్యం పెరిగినా కార్మికుల సంఖ్యను భారీగా తగ్గించడం యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనం. బాధిత కుటుంబాలు శోకసంద్రంలో ఉంటే వారిని ఓదార్చాల్సిన మంత్రులు అహంకారంగా వ్యవహరించడం బాధాకరం. ప్రమాద స్థలానికి వెళ్లిన నారా లోకేష్ కార్మికుల బాధను వినాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు చేశారు. రూ.25 లక్షల పరిహారం కూడా కొత్తగా ప్రభుత్వం ఇచ్చింది కాదు. గతంలోనే స్టీల్ ప్లాంట్‌లో అమలులో ఉన్న విధానం ప్రకారమే ఆ మొత్తం ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు అదనంగా చేసిన సాయం ఏమిటో చెప్పాలి. అధికారంలో ఉన్నవారు మరింత బాధ్యత, సంయమనంతో వ్యవహరించాలి. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో మృతుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చామని కూటమి ప్రభుత్వం చెబుతోంది. కానీ అవి శాశ్వత ఉద్యోగాలు కావు, తాత్కాలిక నియామకాలే. స్టీల్ ప్లాంట్ భవిష్యత్తే అనిశ్చితిలో ఉన్నప్పుడు ఆ ఉద్యోగాల భద్రతపై కూడా సందేహాలున్నాయి. మృతుల కుటుంబాలకు ఇస్తున్న రూ.25 లక్షల పరిహారం కూడా కొత్తగా ప్రభుత్వం ప్రకటించింది కాదు. స్టీల్ ప్లాంట్‌లో ఇప్పటికే అమలులో ఉన్న సంప్రదాయం, వేజ్ అగ్రిమెంట్ ప్రకారమే ఆ మొత్తం అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా చేసిన సాయం ఏమిటో చెప్పాలి. ప్రమాదం తర్వాత మంత్రులు విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వెళ్లడం మంచిదే. అయితే బాధితులను పరామర్శించే సమయంలో హుందాగా, బాధ్యతతో వ్యవహరిం చాల్సిన అవసరం ఉంది. అక్కడికి వెళ్లి వైఎస్ జగన్ గురించి వ్యాఖ్యలు చేయడం సరికాదు. కేంద్ర మంత్రి మాత్రం వెంటనే విశాఖకు చేరుకున్నారు. ఇలాంటి విషాద సమయం లో రాజకీ య వ్యాఖ్యలకు బదులుగా బాధిత కుటుంబాలకు అండగా నిలవడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై పవన్ కళ్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయి. వైఎస్ జగన్ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరం చేందుకు ప్రయత్నించారని చెప్పడం పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రచారం. పచ్చి దగాకోరు మాటలే. 2020లో వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. కార్మికుల ఉద్యమం, ప్రజా వ్యతిరేకత కారణంగానే ఆ నిర్ణయం అమలుకాలేదు.

# వాళ్ల ఉత్సాహంగా ఉన్నప్పుడు.. వారి కోసం పనిచేయొద్దా?

ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. దేశంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించేందుకు ఆ పార్టీ హైకమాండ్ అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులందరూ గురువారం ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో జరిగే సమావేశానికి హాజరుకానున్నారు. వారందరినీ ఆహ్వానిస్తూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ లేఖలు రాశారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం జరగనుంది. జూన్ 8న జరిగిన ఇండియా కూటమి సమావేశంలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. ఆ పరిణామాలు జరిగిన కొన్నిరోజులకే కాంగ్రెస్ ఈ అంతర్గత భేటీని నిర్వహించనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రతిపక్షాలు ఐక్యంగా ఎదుర్కొని వీగిపోయేలా చేశాయి. ఆ విజయాన్ని గత సమావేశంలో ఖర్గే అభినందించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమికి ఎదురుదెబ్బలు తగిలాయి. వాటి నుంచి కోలుకుని, మోదీ ప్రభుత్వాన్ని గట్టిగా ఎదుర్కొనేందుకు సరికొత్త ప్రణాళికను ఖర్గే రేపటి సమావేశంలో రాష్ట్రాల నేతలకు వివరించనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన ఏఐసీసీ అత్యవసరంగా సమావేశమవుతోంది. జూన్ 11న ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఉదయం 11.30 గంటలకు ఈ సమావేశం జరుగనుంది. పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ అత్యవసర సమావేశం ప్రధాన ఎజెండా ఏమిటనేది పార్టీ అధిష్ఠానం ఆ సర్క్యులర్‌లో పేర్కొనలేదు. అయితే మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తోసిపుచ్చిన అంశం ప్రధానంగా ఈ సమావేశంలో చర్చకు రానుందని, దీనికి సంబంధించి భవిష్యత్ కార్యచరణపై సమావేశంలో చర్చించను న్నారని తెలుస్తోంది. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడంతో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు బుధవారంనాడు కలిసి ఫిర్యాదు చేసింది. తక్షణం చర్యలు తీసుకోవాలని కోరింది. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యని ఆరోపించింది. దీనిపై న్యాయపోరాటానికి కూడా కాంగ్రెస్ సిద్ధమవుతోంది. మరోవైపు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో రాజ్యసభ ఎన్నికల్లో మూడో అభ్యర్థిగా నిలబెట్టిన మహేశ్ కావత్ విజయంపై బీజేపీ ధీమాగా ఉంది.

# మోదీ అధ్యక్షతన ఎన్డీఏ నేతల కీలక భేటీ

సమావేశమయ్యారు. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం జరుపుతున్నారు. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన రికార్డును సొంతం చేసుకున్న మోదీని ఎన్డీఏ నేతలు సత్కరించారు. మోదీని అభినందిస్తూ ఎన్డీఏ తీర్మానం చేసింది. ఈ సమావేశంలో పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఎన్‌డీఏలోని కీలక నేతలు భారత్ మండపానికి చేరుకుని సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ హాజరయ్యారు. అలాగే, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి, బిహార్ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి కూడా సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి భవిష్యత్ వ్యూహం, రాజకీయ అజెండాపై ఈ సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉంది. కాగా, 2014 మే 26న తొలిసారి పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రధాని మోదీ, ఇప్పుడు ప్రభుత్వ అధినేతగా వరుసగా 4,399 రోజులు పూర్తి చేశారు. ఎన్నికైన ప్రభుత్వ అధినేతగా జవహర్‌లాల్ నెహ్రూ పదవీకాలాన్ని అధిగమించారు. అయితే నెహ్రూ 1947 నుంచి 1964లో మరణించే వరకు ప్రధానిగా కొనసాగారు. కానీ ఈ పోలిక ప్రత్యేకంగా తొలి లోక్‌సభ ఎన్నికల తర్వాతి కాలానికి మాత్రమే సంబంధించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన భారత మండపంలో ఎన్డీఏ నేతలు సమావేశమయ్యారు. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం జరుపుతున్నారు. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన రికార్డును సొంతం చేసుకున్న మోదీని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మేడిగడ్డ ప్రాజెక్టు పునరుద్ధరణకై జరుగుతున్న పరీక్షల పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 2014 కంటే ముందే కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 38 వేల కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే దాదాపు 11 వేల కోట్ల రూపాయల పనులు పూర్తి కాగా దాదాపు 30 శాతం పని జరిగిందని తెలిపారు. 2014 తరువాత ఏర్పడిన ప్రభుత్వం కావాలనే ప్రాజెక్టు డిజైన్ మార్పు చేసి మేడిగడ్డ ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు తెలిపారు. 16.50 లక్షలు ఎకరాలకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు పనులు కావాలనే గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చేయడం వల్ల ఇబ్బంది కలిగిందని, తప్పుడు నిర్ణయాలతో ప్రాజెక్టుకు కాలయాపన చేశారని తెలిపారు. దాదాపు 1,45,000 కోట్లతో మేడిగడ్డ బ్యారేజీ పనులు చేపట్టారని బ్యారేజీ లోపభూయిష్టమైన నిర్మాణం వల్ల కుంగడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు కుంగడానికి గల కారణాలను లోతుగా విశేషణ చేసేందుకు సీడబ్ల్యూసీ, ఎన్డీఎస్ఏ వంటి ప్రతిష్టాత్మకమైన అనుభవం కలిగిన సంస్థలచే పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. లోప భూయిష్టంగా నిర్మాణం ఉందని అంచనాలు తయారు చేశారని సాంకేతికంగా అత్యంత పకడ్బందీ పరీక్షలు నిర్వహించి ప్రాజెక్టు వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎలాంటి రాజకీయ దురుద్దేశ్యం లేదని తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ మరమ్మతులు పనులు చేపట్టినట్లు తెలిపారు.

# పందుల రాబరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్




## రూ.3 లక్షల విలువైన 30 పందులు, బొలెరో పికప్ వాహనం స్వాధీనం

కర్నూలు క్రైమ్, జూన్ 10 (సీమకిరణం న్యూస్): కర్నూలు నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీలో గత నెల 28న జరిగిన పందుల రాబరీ కేసును పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.3 లక్షల విలువైన 30 పందులు, బొలెరో సిటీ పికప్ వాహనం, దాడులకు వినియోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు, మే 28వ తేదీన కొందరు వ్యక్తులు 30 పందులను దొంగిలించి తీసుకెళ్తుండగా అడ్డుకున్న యజమానులపై దాడి చేసి పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు రాబరీ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.సీఐ విక్రమసింహ ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుళ్లు మురళి, గోవిందు, శ్రీనివాసులతో కూడిన ప్రత్యేక బృందం నిందితుల కోసం గాలింపు చేపట్టింది. విచారణలో బెంగళూరుకు చెందిన పరశురాం, శ్రీను, భాగల్‌కోట్ జిల్లాకు చెందిన లక్ష్మణ్, ఎల్లప్ప, సింధనూరుకు చెందిన మారుతి ఈ నేరంలో పాల్గొన్నట్లు గుర్తించారు.ఈ క్రమంలో పరశురాం మరియు ఒక మైనర్ బాలుడిని మునగాలపాడు శివారులో మంగళవారం సాయంత్రం అరెస్ట్ చేశారు. నిందితులు తమ గుర్తింపును దాచుకునేందుకు వాహనాలకు వివిధ నంబర్ ప్లేట్లు మార్చి వినియోగిస్తున్నట్లు విచారణలో తేలింది. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుంచి రూ.3 లక్షల విలువైన 30 పందులు, ఖా-15-ఖా-7773 నంబర్ గల బొలెరో సిటీ పికప్ వాహనం, అలాగే దొంగతనాల సమయంలో అడ్డొచ్చిన వారిపై దాడి చేసేందుకు ఉపయోగించే కూల్‌డ్రింక్ సీసాలు, రాళ్లతో నింపిన క్రేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన పరశురాం, మైనర్ బాలుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇంకా ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. పరారీలో ఉన్న నిందితులు ధోన్, ప్యాపిలి, శాంతినగర్ ప్రాంతాల్లో గత నెలలో జరిగిన పందుల దొంగతనాల్లో కూడా పాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు..

# కర్నూలు జిల్లా అభివృద్ధిపై మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇంచార్జిల సమావేశం



విజయవాడ, జూన్ 10, (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రాధాన్య ప్రాజెక్టుల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారంపై జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి టీజీ భరత్ గుప్తా జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. విజయవాడలోని జలమండలి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ. శ్యాం కుమార్ , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, ఆదోని నియోజకవర్గ ఇంచార్జి మీనాక్షి నాయుడు, మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇంచార్జి వైకుంఠం జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, తాగునీరు, సాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు, పెండింగ్ పనుల పూర్తి, ప్రజా సమస్యల పరిష్కారంపై సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. కర్నూలు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పాణ్యం పోలీసుల అద్భుత చొరవతో

# ఎన్ హెచ్ - 40పై ప్రమాదాలకు చెక్




## పాణ్యం పోలీసుల చొరవతో చీఎ-40 వద్ద అండర్‌పాస్ సర్వీస్ రోడ్డు ప్రారంభం

### "ప్రజల ప్రాణ రక్షణే మా లక్ష్యం -- ప్రమాద రహిత ప్రయాణమే మా ధ్యేయం"

### పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి

నంద్యాల క్రైమ్ /పాణ్యం, జూన్ 10, (సీమకిరణం న్యూస్): రోడ్డు ప్రమాదాల నివారణకు పాణ్యం పోలీసులు చేపట్టిన వినూత్న చర్య ఫలితంగా ఎన్ హెచ్-40 జాతీయ రహదారిపై సుగాలిమెట్ట--పిన్నపురం గ్రామాల మధ్య సురక్షిత ప్రయాణానికి మార్గం సుగమమైంది. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ సూచనలు, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, సబ్ డివిజనల్ అధికారి కుమారి ఎం. జావళి ప్రత్యక్ష పర్యవేక్షణలో పాణ్యం పోలీసులు ప్రమాదకర బ్లాక్‌స్పాట్‌ను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపించారు.ఇప్పటివరకు సుగాలిమెట్ట నుంచి పిన్నపురం గ్రామానికి వెళ్లే ప్రజలు ఎన్ హెచ్-40పై ప్రమాదకరంగా రోడ్డు దాటాల్సి వచ్చేది. దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. ఈ పరిస్థితిని గమనించిన పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి చొరవతో నేషనల్ హైవేస్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజల సహకారంతో బ్రిడ్జి కిందుగా సురక్షిత సర్వీస్ రోడ్డును నిర్మించారు.ఈ నూతన అండర్‌పాస్ సర్వీస్ రోడ్డును పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఏఎస్పీ కుమారి ఎం. జావళి, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మరియు డీజీపీ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో ప్రజలు యూటర్న్ కోసం అదనంగా 5.5 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేదని, దూరాన్ని తగ్గించేందుకు కొందరు రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరిగేవని చెప్పారు. కొత్త అండర్‌పాస్‌తో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.

### ప్రజలకు కలిగే ప్రయోజనాలు ;

రాంగ్ సైడ్ డ్రైవింగ్‌కు అడ్డుకట్ట పడటంతో ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి.

ప్రయాణ దూరం సుమారు 5.5 కిలోమీటర్లు తగ్గి సమయం, ఇంధనం ఆదా అవుతుంది.

రైతులు, పశువులు సురక్షితంగా రహదారి దాటేందుకు అనుకూలం.

రాత్రివేళ భద్రత కోసం సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు.

నిరంతరం పనిచేసే సీసీటీవీ కెమెరాలతో నేరాల నియంత్రణకు దోహదం చేస్తుంది.

### పోలీసుల విజ్ఞప్తి :

వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాంగ్ సైడ్‌లో ప్రయాణించవద్దని, కొత్తగా అందుబాటులోకి వచ్చిన అండర్‌పాస్‌ను వినియోగించుకుని సురక్షితంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు. ఒక్క ప్రమాదాన్ని నివారించినా ఒక కుటుంబాన్ని కాపాడినట్లేనని అధికారులు పేర్కొన్నారు. ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా యుద్ధప్రాతిపదికన ఈ సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేసిన పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి మరియు సిబ్బందిని డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ సునీల్ షోరాణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ చర్యపై స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. "ప్రజల ప్రాణ రక్షణే మా లక్ష్యం -- ప్రమాద రహిత ప్రయాణమే మా ధ్యేయం" అని పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి పేర్కొన్నారు.




# విద్యార్థులకు ఘన సన్మానం





ప్యాపిలి జూన్ 10 (సీమ కిరణం న్యూస్) : ప్యాపలి మండలం చంద్రపల్లి గ్రామంలో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు గత విద్యాసంవత్సరం ఏప్రిల్ లో మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన లక్ష్మీనరసింహ,ధనవిక ఉతీర్ణులై డోన్ మోడల్ స్కూల్ లో సీటు సాధించారు. 2 రోజుల క్రితమే డోన్ మోడల్ స్కూల్ లో పిల్లలు చేరారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం చంద్ర పల్లె లోని రచ్చకట్ట వద్ద గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల తరఫున పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్,ఉపాధ్యాయులు శివకేశవులు పిల్లలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ గత సంవత్సరం జూన్ 9 వ తేదీ విధుల్లో చేరిన రోజే మాట ఇచ్చానని ఆ మాటను నిలుపుకున్నందుకు ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్ అన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్ళి వేలకు వేలు ఫీజులు కట్టుకుని ఇబ్బందులు పడకుండా అన్ని ఉచితంగా ఇస్తున్న మా పాఠశాలలో పిల్లలను చేర్పించాలని అన్నారు.గ్రామ బిజెపి నాయకులు దామోదర్ నాయుడు మాట్లాడుతూ గత సంవత్సరం సార్ ఇచ్చిన మాట ను నిలబెట్టుకున్నారని సార్ వచ్చాక పాఠశాల పరిస్థితులు పూర్తిగా మారాయని కావున అందరూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. పాఠశాల విద్యార్థులు సాధించిన ప్రగతిని చంద్రపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ అన్నకు వివరించగా వారి తండ్రి పేరు మీద పిల్లలకు ఉచితంగా నోట్ పుస్తకాలు ఇస్తామని మాట ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఉపాధ్యాయులు అన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

# అద్దె చెల్లించని 45 మున్సిపల్ షాపులు సీజ్

### రూ.90 లక్షల బకాయిలు --

### కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు




కర్నూలు ప్రతినిధి, జూన్ 10, (సీమకిరణం న్యూస్): నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్‌లలో షాపులను లీజుకు తీసుకుని నెలల తరబడి అద్దెలు చెల్లించకుండా ఉన్న లీజుదారులపై నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. బకాయిలు చెల్లించని 45 షాపులను సీజ్ చేసినట్లు కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సీజ్ చేసిన 45 షాపుల లీజుదారుల వద్ద సుమారు రూ.90 లక్షల మేర అద్దె బకాయిలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. బకాయిల వసూళ్ల కోసం గత వారం రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్‌ల ఆధ్వర్యంలో సుమారు రూ.50 లక్షల వరకు బకాయిలు వసూలు చేసినట్లు తెలిపారు. మిగిలిన బకాయిదారులు కూడా వెంటనే తమ అద్దె బకాయిలను చెల్లించి నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. బకాయిలు చెల్లించని వారిపై తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# విపక్షాలకు ఒకే మాట, ఒకే బాట ఏదీ?

ఢిల్లీలో సోమవారం జరిగిన ఇండియా కూటమి సమావేశంలో వాడిపోయిన ముఖంతో కనపడ్డ తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ గట్టిగా హత్తుకున్నారు. ఒక స్త్రీ మనసును మరో స్త్రీ తప్ప మరెవరు అర్థం చేసుకోగలరు? 'కొన్ని దృశ్యాలను మాటల్లో చెప్పలేం' అని సీనియర్ నాయకుడు ఒకరు వ్యాఖ్యానించారు. ఈ ఇద్దరు మహిళలను గతంలో అంతర్జాతీయ సంస్థలు దేశంలోనే అత్యంత శక్తిమంతమైన నేతలుగా అభివర్ణించాయి. సోనియా పది సంవత్సరాలకు పైగా దేశ రాజకీయాలను శాసిస్తే, మమతా బెనర్జీ 15 సంవత్సరాలు బెంగాల్ రాజకీయాలను శాసించారు. అయితే ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని వారికి తెలియనిది కాదు.గత నెలలో వెలువడిన అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ వ్యతిరేక శక్తులు మళ్లీ ఢిల్లీలో సమావేశమయ్యాయి. నిన్నటి వరకూ తాము కాంగ్రెస్‌ను కూడా ఢీకొన్న విషయాన్ని మరిచిన మమతా బెనర్జీ, వామపక్షాలు జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌తో చేతులు కలిపేందుకు సిద్ధమయ్యాయి. తృణమూల్ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై రాహుల్‌గాంధీ ఇటీవలే తనను తీవ్రంగా విమర్శించిన విషయాన్ని మమతా బెనర్జీ మరిచిపోయినట్లే కనపడుతోంది. 'దేశంలో కాంగ్రెస్ నిర్వీర్యమైపోయింది. ఇక జాతీయ స్థాయిలో నేనే కీలక పాత్ర పోషిస్తాను' అని 2021లో ప్రధానమంత్రి పదవి గురించి కలలు కన్న విషయం కూడా ఆమెకు ఇప్పుడు గుర్తుండే అవకాశాలు లేవు.1998లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి కోల్‌కతాలో ఏఐసీసీ ప్లీనరీ జరుగుతున్నప్పుడు ర్యాలీ నిర్వహించి పార్టీని ప్రకటించిన బెబ్బులి మమతా బెనర్జీ ఇప్పుడు కోరలు తీసేసినట్లే కనపడుతున్నారు. లోక్‌సభ, అసెంబ్లీల్లో తృణమూల్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఆమెపైనే తిరుగుబాటును ప్రకటించారు. ఆమె కుడిభుజం అభిషేక్ బెనర్జీ. ఎంపీ కల్యాణ్ బెనర్జీ తదితర తృణమూల్ నేతలపై వీధుల్లో దాడులు జరుగుతున్నాయి. మమత ఒకప్పుడు ప్రత్యర్థులపై అవలంబించిన విధానాలే ఇప్పుడు ఆమెపై ప్రత్యర్థులు ప్రయోగిస్తున్నారు. కోల్‌కతా వీధుల్లో ఇప్పుడు మమతా బెనర్జీ, ఆమె వర్గీయులు అరణ్య రోదన చేస్తుంటే వారికి అండగా ఇప్పుడు కాంగ్రెస్ నేతలే నిలిచే పరిస్థితి ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో అటు రాష్ట్రంలోనూ, ఇటు ఢిల్లీలోనూ బీజేపీ వంటి మహాశక్తిని ఎదుర్కోవాలంటే కాంగ్రెసే శరణ్యమని మమతా బెనర్జీ గ్రహించినట్లు కనపడుతోంది.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్షాలు సీట్లు పెద్దగా గెలుచుకోనప్పటికీ తృణమూల్‌ను బాగా దెబ్బతీయగలిగాయి. ముర్షిదాబాద్, మాల్దా, ఉత్తర్ దినాజ్‌పూర్ లాంటి మైనారిటీల ఆధిపత్యం ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్--వామపక్ష కూటమి తృణమూల్‌కు సంప్రదాయంగా లభించే మద్దతు రాకుండా చూశాయి. 50శాతానికి పైగా ముస్లింల జనాభా ఉన్న 32 అసెంబ్లీ స్థానాల్లో తృణమూల్ ఒక్క సీటును కూడా గెలుచుకోలేదు. జంగీపూర్ అనే నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి 31వేల ఓట్లు రాగా తృణమూల్ అభ్యర్థికి 10,542 ఓట్లు మాత్రమే లభించాయి. అదే కరండిఘి అనే నియోజకవర్గంలో సీపీఐ(ఎం)కు 39వేల ఓట్లు రాగా, ఆ పార్టీ అభ్యర్థిపై బీజేపీ అభ్యర్థి 20వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. బహుశా ఈ ఫలితాలు వచ్చిన తీరు మమతా బెనర్జీకి తన అహంకారం, దౌర్జన్యపూరిత ధోరణి, మిత్రపక్షాలను లెక్కచేయనితనం గురించి గుణపాఠాలు నేర్పే ఉంటుంది. అందుకే ఆమె ఇప్పుడు ఢిల్లీ వీధుల్లో కనపడుతున్నారు.ఇక దేశంలో తమ కాళ్ల కింద నేల క్రుంగిపోతున్న వామపక్షాలకు కూడా ఢిల్లీ వీధులే శరణ్యంగా మారాయి. 140 సీట్లున్న కేరళ అసెంబ్లీలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 100 సీట్లకు పైగా గెలుచుకోవడం, బీజేపీ మూడు సీట్లు గెలుచుకోవడం, పినరయి విజయన్ కేబినెట్‌లో అత్యధిక మంత్రులు పరాజయం పాలుగావడం విస్మరించదగ్గ విషయం కాదు. అక్కడ కూడా పినరయి విజయన్ పదేళ్ల కేంద్రీకృత అహంకార పాలన, రైతులు, యువత, ఆశా వర్కర్లు తీవ్ర నిరుత్సాహానికి గురికావడం, పార్టీ కేడర్ అసంతృప్తి... వంటివి వామపక్ష కూటమి పరాజయానికి కారణమని విశ్లేషకులు అభివర్ణించారు. పినరయి విజయన్ బీజేపీతో కుమ్మక్కయ్యారని, అవినీతిపరులను ప్రోత్సహిస్తున్నారని రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి వంటి కాంగ్రెస్ నేతలు విమర్శించారు. విజయన్‌పై కేంద్ర ఏజెన్సీలు ఎందుకు విచారణ జరపలేదని ప్రశ్నించారు. ఏమైతేనేం అయిదు దశాబ్దాల తర్వాత దేశంలో ఎక్కడా అధికారంలో లేని పరిస్థితికి వచ్చిన వామపక్షాలు బీజేపీ వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేయడం తప్ప తమకు మరో మార్గం లేదని గ్రహించాయి. ఇండియా కూటమి సమావేశానికి హాజరైన వామపక్ష నేతలు డి.రాజా, జాన్ బ్రిటాస్‌కు ఆ స్పష్టత ఉన్నది.దేశంలో ఉన్న ప్రస్తుత పరిస్థితిని రెండేళ్ల క్రితం మరణించిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి బాగా అర్థం చేసుకున్నారు. సీపీఐ(ఎం) బహిష్కరించిన ప్రసేనజిత్ బోస్‌ను కాంగ్రెస్ తన పార్టీలో చేర్చుకున్నప్పుడు 'మీ కామ్రేడ్‌ను మేము మా పార్టీలో చేర్చుకున్నాం' అని రాహుల్‌గాంధీ ఏచూరితో పరిహాసమాడారు. 'మీ వాడు, మా వాడు అనేది ఏముంది, ఈ పోరులో మనమిద్దరమూ ఒకే పడవలో ప్రయాణిస్తున్నాం' అని ఏచూరి నవ్వుతూ జవాబిచ్చారు. దేశంలో బీజేపీ అడ్డూ ఆపూ లేకుండా దూసుకువస్తున్న పరిస్థితుల్లో ఆ పార్టీని ఎదుర్కొనేందుకు అన్ని బీజేపీ వ్యతిరేక శక్తులూ సంకుచిత ధోరణి వీడి కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన ఎప్పుడో గ్రహించారు. దాదాపు రెండేళ్ల తర్వాత ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన 23 పార్టీలకు ఎంత మేరకు లక్ష్యశుద్ధి ఉన్నది? డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీలు హాజరు కాకపోవడంలో మర్మం ఏమిటి? ఎమర్జెన్సీ అనంతరం 1977లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఒకే ఎన్నికల గుర్తుపై జనతా పార్టీ పేరుతో పోటీ చేశాయి.

# నేడు వెల్దుర్తి సొసైటీలో ఎరువుల పంపిణీ


### రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ రమాకాంత్ రెడ్డి పిలుపు



వెల్దుర్తి, జూన్ 10, (సీమకిరణం న్యూస్) : కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు రైతులకు యూరియా, డీఏపీ ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి తెలిపారు.మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని అవసరమైన ఎరువులను పొందాలని ఆయన కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా, సక్రమంగా ఎరువుల పంపిణీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.అందువల్ల రైతులు నిర్ణీత సమయానికి సొసైటీ కార్యాలయానికి హాజరై ఎరువులను పొందడంతో పాటు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ రమాకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 15 నుంచి హ్యుండయ్ మెగా ఐపీఓ

**విలువ రూ.27,870 కోట్లు.. ఒక్కో షేరు ధర రూ.1,865-1,960**




న్యూఢిల్లీ: దేశీయ ఈక్విటీ మార్కెట్ చరిత్రలో నే అతి పెద్ద ఐపీఓ వచ్చేవారం మార్కెట్‌కు వస్తోంది. దక్షిణ కొరియా ఆటోమొబైల్ దిగ్గజం హ్యుండయ్ మోటార్ కంపెనీ భారత అనుబంధ సంస్థ హుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) రూ.27,870 కోట్ల సమీకరణ కోసం ఈ నెల 15న ఐపీఓ జారీ చేస్తోంది. ఇందుకోసం ఒక్కో వాటాను రూ.1,865-1,960 ధరల శ్రేణితో జారీ చేస్తోంది. 2022 మే నెలలో ఎల్ఐసీ జారీ చేసిన రూ.21,000 కోట్ల ఐపీఓనే ఇప్పటి వరకు భారత చరిత్రలో అతి పెద్ద ఇష్యూ. హెచ్ఎంఐఎల్ ఐపీఓ ఆ రికార్డును తిరగరాయనుంది. కంపెనీ అభివృద్ధిలో వాటాదారులు, ఇన్వెస్టర్లకు కూడా భాగస్వామ్యం కల్పించాలనే యోచనతో ఈ ఐపీఓ తలపెట్టినట్టు హెచ్ఎంఐఎల్ ఎండీ, సీఈఓ ఉన్సూ కిమ్ చెప్పారు. ఈ ఐపీఓ ఈ నెల 17న ముగుస్తుంది. భారత ఆటోమొబైల్ చరిత్రలోనూ ఇదే అతి పెద్ద ఐపీఓ అని భావిస్తున్నారు.

### అదానీ ఎంటర్‌ప్రైజెస్ రూ.16,600 కోట్ల క్యూఐపీ

అదానీ గ్రూప్ మరోసారి క్యూఐపీ ద్వారా పెద్ద మొత్తం లో నిధులు సమీకరిస్తోంది. గ్రూప్ ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఏఈఎల్) బుధవారం రూ.16,600 కోట్ల క్యూఐపీని జారీ చేసింది. ఈ క్యూఐపీ ఇష్యూ ధరను రూ.3,117.4750గా నిర్ణయించారు. ఈ ఇష్యూ ఫ్లోర్ ప్రైస్‌పై మదుపరులకు ఐదు శాతం డిస్కౌంట్ కూడా ఇచ్చే అవకాశం ఉంది. బుధవారం జరిగిన కంపెనీ ఫండ్ రైజింగ్ కమిటీ ఈ క్యూఐపీకి ఆమోద ముద్ర వేసింది. లిస్టెడ్ కంపెనీలు క్యూఐపీ ద్వారా సెబీ అనుమతి లేకుండానే నిధులు సమీకరించవచ్చు.

### వరుణ్ బెవరేజెస్ క్యూఐపీ ఇష్యూ

క్యూఐపీ ద్వారా షేర్లు విక్రయించి రూ.7,500 కోట్లు సమీకరించాలని వరుణ్ బేవరేజెస్ భావిస్తోంది. బుధవారం జరిగిన కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది. అయితే ఈ నిధుల సమీకరణ వాటాదారుల ఆమోదానికి లోబడి ఉంటుంది. ఈ నిధులను కంపెనీ వ్యాపార విస్తరణ, ఇప్పటికే ఉన్న రుణాల చెల్లింపుల కోసం వినియోగించనుంది. పెప్సికో కంపెనీ శీతల పానియాల్లో 90 శాతం వరుణ్ బేవరేజెసలోనే ఉత్పత్తి అవుతాయి.

### ఫోర్టిస్ హెల్త్‌కేర్ రూ.1,500 కోట్ల ఎన్‌సీడీ ఇష్యూ

ఫోర్టిస్ హెల్త్‌కేర్ లిమిటెడ్ (ఎఫ్‌హెచ్ఎల్) మరోసారి నిధుల సమీకరణకు సిద్ధమైంది. ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు (ఎన్‌సీడీలు) జారీ చేయ డం ద్వారా రూ.1,500 కోట్లు సమీకరించాలని నిర్ణయించిం ది. బుధవారం జరిగిన కంపెనీ బోర్డు సమావేశం ఇందు కు ఆమోదం తెలిపింది. ఐదేళ్ల కాల పరిమితి ఉండే ఈ ఎన్‌సీడీలను కంపెనీ బీఎసఈలో లిస్ట్ చేస్తుంది.ద

# మళ్లీ నష్టాల్లోకి స్టాక్ మార్కెట్లు



ముంబై, అక్టోబర్ 9: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం మళ్లీ నష్టాల్లోకే జారుకున్నాయి. ఉదయం ఆరంభంలో సూచీలు లాభాల్లో కదలాడినా.. చివరి గంటలో మదుపరులు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యారు. దీంతో వరుస నష్టాల నుంచి మంగళవారం తేరుకున్నాయనిపించినా.. తిరిగి పాత బాటనే పట్టాయి.బాంబే స్టాక్ ఎక్సేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 167.71 పాయింట్లు లేదా 0.21 శాతం పడిపోయి 81,467.10 వద్ద ముగిసింది. అయితే ఒకానొక దశలో 684.40 పాయింట్లు పుంజుకున్నది. ఇక నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ సూచీ నిఫ్టీ 31.20 పాయింట్లు లేదా 0.12 శాతం కోల్పోయి 24,981.95 వద్ద స్థిరపడింది. ఇంట్రా-డేలో మాత్రం 220.90 పాయింట్లు ఎగిసింది.

# రూ.7.51 లక్షల కోట్ల లాభం

**భారీగా పెరిగిన మార్కెట్ సంపద**

**సెన్సెక్స్ 585 పాయింట్లు అప్**

**6 రోజుల తర్వాత సూచీలకు లాభాలు**

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఆరు రోజుల వరుస నష్టాలకు అడ్డుకట్ట పడింది. వేల్యూ బైయింగ్‌తో ప్రామాణిక సూచీలు మంగళవారం మెరుగైన లాభాలు నమోదు చేశాయి. సెన్సెక్స్ ఒక దశలో 713.28 పాయింట్ల వరకు ఎగబాకినప్పటికీ, చివరికి 584.81 పాయింట్ల వృద్ధితో 81,634.81 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 217.40 పాయింట్లు పెరిగి 25,013.15 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 18 లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్ 4.76 శాతం రాణించి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. ఎం అండ్ ఎం 3.42 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.01, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.95 శాతం బలపడ్డాయి. టాటా స్టీల్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్ మాత్రం రెండు శాతానికి పైగా క్షీణించాయి. కాగా, బీఎస్‌ఈలోని మిడ్‌క్యాప్ సూచీ 1.86 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.44 శాతం పుంజుకున్నాయి.రంగాలవారీ సూచీల్లో మెటల్ మినహా అన్నీ పెరిగాయి. సర్వీసెస్ 3.25 శాతం ఎగబాకగా.. క్యాపిటల్ గూడ్స్, ఇండస్ట్రియల్స్, పవర్, టెలికాం రెండు శాతానికి పైగా పుంజుకున్నాయి. కొనుగోళ్ల జోరుతో ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7.51 లక్షల కోట్ల పెరుగు దలతో రూ.459.50 లక్షల కోట్లకు (5.47 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది.ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 3 పైసలు పెరిగి 83.97 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటంతో పాటు ఈక్విటీ మార్కెట్లో లాభాలు రూపాయి బలోపేతానికి దోహదపడ్డాయి.ఇంటర్నేషనల్ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు ధర ఒక దశలో 1.84 శాతం తగ్గి 79.44 డాలర్ల వద్ద ట్రేడైంది.ఢిల్లీ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.400 తగ్గి రూ.78,300కు దిగివచ్చింది. కిలో వెండి ఏ మార్పు లేకుండా రూ.94,000 ధర పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ ఒక దశలో 2,655.80 డాలర్లు, సిల్వర్ 31.43 డాలర్ల వద్ద ట్రేడైంది.

### హ్యుండయ్ ఐపీఓ ధరల శ్రేణి రూ.1,865-1,960 !?

దక్షిణ కొరియా వాహన దిగ్గజం హ్యుండయ్‌కి భారత అనుబంధ విభాగమైన హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ రూ.25,000 కోట్ల మెగా ఐపీఓ ధరల శ్రేణిని రూ.1,865-1,960 శ్రేణిలో నిర్ణయించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పబ్లిక్ ఇష్యూ 14 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ నెల 22న కంపెనీ షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేయనుందని రాయిటర్స్ కథనం పేర్కొంది.

### ఎన్ఎసడీఎల్ ఐపీఓకు సెబీ ఆమోదం


ప్రముఖ డిపాజిటరీ సేవల సంస్థ నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎసడీఎల్) తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ప్రతిపాదనకు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ ఆమోదం తెలిపింది. ఎన్ఎసడీఎల్‌తో పాటు తెలంగాణకు చెందిన స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ, జింకా లాజిస్టిక్స్ ఐపీఓలకూ పచ్చజెండా ఊపింది. సెబీకి సమర్పించిన డీఆర్‌హెచ్‌పీ ప్రకారం.. ఐపీఓలో భాగంగా ఎన్ఎసడీఎల్ తన వాటాదారులైన ఎస్‌బీఐ, ఎన్ఎసఈ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వాటాకు చెందిన 5.72 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనుంది.

### పడి లేచిన ఓలా షేరు

ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేరు మంగళవారం భారీగా ఊగిసలాడింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ ప్రాధికార సంస్థ సీసీపీఏ షోకాజ్ నోటీసు జారీ చేసిన నేపథ్యంలో కంపెనీ షేరు ఉదయం ట్రేడింగ్‌లో 6.17 శాతం వరకు క్షీణించి రూ.85.21 వద్దకు జారుకుంది.

## టాటా గ్రూపు ఓనరైన రతన్ టాటా

# ఆస్తులు ఎంత.. కంపెనీ ప్రాపర్టీ ఎంత



దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పారిశ్రామిక సంస్థ టాటా గ్రూప్ ఈ సంస్థ అధినేత రతన్ టాటా ఇకపై లేరు. అయితే ఎన్నో కంపెనీలుగా విస్తరించిన టాటా గ్రూప్ ఆస్తులు ఎంత, ఎన్ని లక్షల కోట్లు ఉన్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. తరుచుగా వార్తల్లో కనిపించే ధనవంతుల జాబితాను పరిశీలిస్తే కొత్త వ్యాపారవేత్తల సొంత మూలధనం లక్షల కోట్లలో ఉన్నట్లు తెలుస్తుంది. కానీ అదే తరహాలో దేశంలోని ప్రముఖ పారిశ్రామిక గ్రూపు అధినేత రతన్ టాటాకు గురించి మాట్లాడితే లక్షల కోట్ల రూపాయల ఆస్తులు ఉండాలి. మీరు నవ ్మలేరు కానీ ఆయన ఆస్తుల గురించి తెలిస్తే షాక్ అవుతారు.

### టాటా గ్రూప్ క్యాప్ ఎంత?

ప్రస్తుతం టాటా గ్రూప్ కింద 29 లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి. అవును మీరు విన్నది నిజమే. స్టాక్ మార్కెట్‌లో జాబితా చేయబడిన లిస్టెడ్ కంపెనీలు, వాటి మొత్తం డేటా సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఈ 29 కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్‌ను పరిశీలిస్తే ఆగస్టు 20, 2024 నాటికి దాదాపు 403 బిలియన్ డాలర్లుగా (దాదాపు రూ. 33.7 లక్షల కోట్లు) ఉంది.

### రతన్ టాటా నికర విలువ ఎంత?

ఇక రతన్ టాటా సంపద గురించి మాట్లాడినట్లయితే ఆయన కంపెనీలు, ఆదాయాల పరంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు సంపాదించినప్పటికీ ఆయన మాత్రం స్వయంగా నిరాడంబరమైన వ్యక్తి. %××ఖీ% వెల్త్ హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2022 ప్రకారం ఆయన మొత్తం నికర విలువ కేవలం రూ. 3,800 కోట్లు. ఏడాది క్రితం అంటే 2021లో ఆయన మొత్తం సంపద రూ.3,500 కోట్లు మాత్రమే. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన మొత్తం ఆస్తులు కంపెనీ మొత్తం ఆస్తుల్లో 0.50 శాతం కూడా లేకపోవడం విశేషం.

### రతన్ టాటా సంపద ఎందుకు తక్కువ?

టాటా గ్రూప్ మార్కెట్ క్యాప్ ప్రకారం చూస్తే రతన్ టాటా సంపద ఏమీ లేదు. అయితే సంస్థ ఆదాయం మొత్తం ఎక్కడికి వెళుతుందనే ప్రశ్న అనేక మందికి తలెత్తుతుంది?. టాటా గ్రూప్‌లోని అన్ని కంపెనీలు టాటా ట్రస్ట్ కిందకు వస్తాయి, దీని హెూల్డింగ్ కంపెనీ టాటా సన్స్. ఈ సంస్థ తన అన్ని సంస్థల మొత్తం ఆదాయంలో 66 శాతాన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తుంది. సహజంగానే రతన్ టాటా తన కంపెనీల ఆదాయాలను స్వయంగా తీసుకోకుండా ట్రస్ట్ ద్వారా దేశం, తన ప్రజల కోసం ఖర్చు చేస్తారు.

## త్వరలో భారత్ మార్కెట్లో శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ లాంచింగ్.. ఇవీ డిటెయిల్స్..!



దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ తన మిడ్ రేంజ్ శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఇటీవలే గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించిన శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ బ్లూ బ్లాక్, గోల్డ్, లైట్ గ్రీన్ రంగుల్లో లభిస్తుందని తెలుస్తోంది. ఆరేండ్ల పాటు సెక్యూరిటీ, ఆరేండ్ల పాటు ఓఎస్ అప్ డేట్స్ అందిస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.23 వేలు (249 యూరోలు) పలుకుతుంది.శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 సూపర్ అమోలెడ్ స్క్రీన్, ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ విత్ ఆల్ట్రా వైడ్ లెన్స్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ ఎక్స్ నోస్ 1330 ఎస్వోసీ చిప్ సెట్ తో గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించారు. 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.5 అంగుళాల ఫుల్ హెచ్డీ+ (1080ఐ2340 పిక్సెల్స్) సూపర్ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ వన్ యూఐ 6.1 ఓఎస్ పై పని చేస్తుంది.శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 5-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రావైడ్ లెన్స్ కెమెరా, 2-మెగా పిక్సెల్ మాక్రో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి.

# పదో 'సారీ' అవే రేట్లు!




రెపో రేట్లు మళ్లీ యథాతథం.. భవిష్యత్‌పై తటస్థ వైఖరి

వచ్చేసారి తగ్గించే చాన్స్.. ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష

ముంబై: వడ్డీ భారం నుంచి ఊరట కోరుకుంటున్న రుణగ్రహీతలకు మరోసారి నిరాశే ఎదురైంది. గృహ, వాహన, వ్యక్తిగత రుణాల వడ్డీరేట్లు మరికొంత కాలం గరిష్ఠ స్థాయిలోనే కొనసాగనున్నాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) బుధవారం ప్రకటించిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో కీలక రెపోరేట్లను యథాతథంగా కొనసాగించింది. రెపో రేటును 6.5 శాతం వద్ద యథాతథంగా కొనసాగించడం వరుసగా ఇది పదో సారి. ఫలితంగా బ్యాంక్‌లు రెపో అనుసంధానిత రుణాల వడ్డీరేట్లను మరికొంత కాలం ప్రస్తుత స్థాయిలోనే కొనసాగించనున్నాయి. అయితే ఆర్‌బీఐ ఇప్పటివరకు అనుసరిస్తూ వస్తున్న కఠిన పరపతి విధాన వైఖరిని మాత్రం 'తటస్థ' స్థాయికి సడలించింది. తద్వారా తదుపరి సమీక్షల్లో రెపోరేటును తగ్గించేందుకు ఆర్‌బీఐ ద్వారాలు తెరిచిందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఆర్‌బీఐ తదుపరి ద్రవ్యపరపతి విధాన సమీక్ష డిసెంబరు 4-6 తేదీల్లో జరుగనుంది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన ద్రవ్య విధాన కమిటీలోని (ఎంపీసీ) ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు రెపోరేటును యథాతథంగా కొనసాగించాలని ఓటేయగా.. ఒకరు మాత్రం తగ్గింపునకు మొగ్గుచూపారు.పరపతి విధాన వైఖరిని తటస్థ స్థాయికి తగ్గించాలని మాత్రం ఏకగ్రీవంగా నిర్ణయించారు. పరపతి విధాన వైఖరిని సడలించినప్పటికీ, వృద్ధికి మద్దతిస్తూనే ద్రవ్యోల్బణాన్ని ప్రభుత్వ నిర్దేశిత స్థాయికి కట్టడి చేయడంపై నిస్సందేహంగా తమ దృష్టి కొనసాగుతుందని ఆర్‌బీఐ గవర్నర్ పేర్కొన్నారు. వడ్డీరేట్లపై ఆర్‌బీఐ వైఖరిని మార్చుకోవడం 2019 జూన్ తర్వాత ఇదే తొలిసారి. ఆర్‌బీఐ చివరిసారిగా 2023 ఫిబ్రవరిలో రెపోరేటును 6.25 శాతం నుంచి 6.5 శాతానికి పెంచింది. కాగా, వినియోగదారుల ధరల ఆధారిత ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి కట్టడి చేయాలని ఆర్‌బీఐకి కేంద్రం లక్ష్యాన్ని నిర్దేశించింది.

### జీడీపీ వృ అంచనా 7.2 శాతం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధిరేటు అంచనాను ఆర్‌బీఐ గతంలో ప్రకటించిన 7.2 శాతంగానే కొనసాగించింది. భారత్ వృద్ధి పథంలో నిలకడగా ముందుకు సాగుతోందని, ప్రైవేట్ వినియోగం, పెట్టుబడులు సమిష్టిగా వృద్ధి చెందుతున్నాయని ఆర్‌బీఐ పేర్కొంది. ఈ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో వృద్ధిరేటు 15 త్రైమాసికాల కనిష్ఠ స్థాయి 6.7 శాతానికి పరిమితం కాగా.. రెండో త్రైమాసికంలో 7 శాతం, క్యూ3, క్యూ4లో 7.4 శాతం చొప్పున నమోదు కావచ్చని ఆర్‌బీఐ భావిస్తోంది. కాగా, ఈసారి జీడీపీ వృద్ధి 6.5-7 శాతం స్థాయిలో ఉండవచ్చని పలు ఆర్థిక సంస్థలు అంచనా వేశాయి.

### ద్రవ్యోల్బణం అంచనా 4.5 శాతం

ఈ ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం సగటు అంచనాను సైతం ఆర్‌బీఐ గతంలో ప్రకటించిన 4.5 శాతంగానే కొనసాగించింది. వరుసగా రెండు నెలలు 4 శాతం దిగువనే నమోదైన ద్రవ్యోల్బణం మళ్లీ ఈనెలలో కాస్త ఎగబాకే అవకాశం ఉన్నప్పటికీ మున్ముందు ఆహార ధరలు తగ్గుముఖం పట్టవచ్చని దాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సారి వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఖరీఫ్ సీజన్‌లో పంట దిగుబడి మెరుగుపడనుందని, రిజర్వాయర్లు కళకళలాడుతుండటంతో రబీ సీజన్ దిగుబడి కూడా ఆశాజనకంగానే ఉంటుందని ఆర్‌బీఐ భావిస్తోంది. కాగా, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడిచమురుతో పాటు ఇతర కమోడిటీ ధరలు గణనీయంగా పెరిగే ప్రమాదం మాత్రం పొంచి ఉందని ఆర్‌బీఐ హెచ్చరించింది.

### ఎన్‌బీఎఫ్‌సీలకు వార్నింగ్

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపె నీల (ఎన్‌బీఎఫ్‌సీ) విభాగం దూకుడు తగ్గించాలని ఆర్‌బీఐ గవర్నర్ హెచ్చరించారు. కొన్ని ఎన్‌బీఎఫ్‌సీల పెట్టుబడిదారులు వ్యాపారాన్ని దూకుడుగా పెంచే దిశగా సంస్థలను ఒత్తిడి చేస్తున్నాయని.. ఇది వ్యాపారంలో అనుచిత పద్ధతులకు దారితీస్తోందన్నారు. అలాంటి కంపెనీలపై క్రమశిక్షణ చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని దాస్ స్పష్టమైన సంకేతాలిచ్చారు. ఎన్‌బీఎఫ్‌సీలకు చెందిన కొన్ని విభాగాలు, సూక్ష్మ రుణాల రంగం దూకుడుగా వృద్ధి చెందుతుండటం భవిష్యత్‌లో దేశ ఆర్థిక స్థిరత్వానికి ముప్పుగా పరిణమించవచ్చన్నారు. వినియోగ అవసరాల కోసమిచ్చే రుణాలు, మైక్రోఫైనాన్స్, క్రెడిట్ కార్డుల విభాగంలో మొండిబాకీల ఒత్తిడి పెరిగే అవకాశాలున్నందున ఈ విభాగాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు దాస్ చెప్పారు.

### యూపీఐ లైట్ పరిమితి రూ.5,000కు పెంపు

దేశంలో డిజిటల్ చెల్లింపులను మరింతగా ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. యూపీఐ లైట్ వ్యాలెట్‌లో గరిష్ఠంగా జమ చేయగలిగే సొమ్ము పరిమితిని రూ.2,000 నుంచి రూ.5,000కు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. అంతేకాదు, యూపీఐ ద్వారా నెరిపే లావాదేవీ గరిష్ఠ పరిమితిని సైతం రూ.500 నుంచి రూ.1,000కి పెంచింది. యూపీఐ లైట్ వ్యాలెట్‌లో సొమ్ము జమ చేసుకోవడం ద్వారా వినియోగదారులు యూపీఐ పిన్ ఎంటర్ చేయనవసరం లేకుండానే చెల్లింపులు జరుపవచ్చు.

యూపీఐ123పే పరిమితి 10,000కు పెంపు

యూపీఐ123పే ద్వారా లావాదేవీ గరిష్ఠ పరిమితిని కూడా రూ.5,000 నుంచి రూ.10,000కు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఫీచర్ ఫోన్లలో యూపీఐ సేవలు వినియోగించుకునేందుకు వీలుగా 2022 మార్చిలో యూపీఐ123పేని అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇది తెలుగు సహా 12 భాషల్లో అందుబాటులో ఉంది.

**తాజా ద్వైమాసిక ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ నిర్ణయం**

**మున్ముందు వడ్డీరేట్ల తగ్గింపునకు సంకేతాలు**

**వరుసగా 10వసారీ రెపోరేటు యథాతథం**

## ఇకపై న్యూట్రల్ పాలసీనే..

# కఠిన ద్రవ్య విధానానికి ఆర్బీఐ స్వస్తి..

ముంబై, : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇన్నాళ్లూ అవలంబించిన కఠిన ద్రవ్య విధానానికి స్వస్తి పలికింది. ఈ మేరకు బుధవారం ముగిసిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో నిర్ణయం తీసుకున్నది. ఇకపై 'న్యూట్రల్' పాలసీని అనుసరిస్తామని స్పష్టం చేసింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న సంకేతాలను ఇచ్చింది.కాగా, ద్రవ్య విధానంపై ఆర్బీఐ వైఖరిని కఠినం నుంచి తటస్థానికి మార్చేందుకు కొత్త సభ్యులతో కొలువుదీరిన మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ)లోని అందరూ అంగీకరించారు. 2019 జూన్ నుంచి చూసినైట్లైతే ఆర్బీఐ తటస్థ ద్రవ్య విధాన వైఖరిని తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ విధానంలో ద్రవ్యోల్బణం, జీడీపీ డాటాల ఆధారంగా వడ్డీరేట్లను ఆర్బీఐ పెంచడం లేదా తగ్గించడం చేస్తుంది.ఆర్బీఐ ప్రధానంగా మూడు ద్రవ్య విధాన వైఖరిలను ప్రదర్శిస్తుంది. అందులో హాకిష్ పాలసీ ఒకటైతే, మరొకటి డోవిష్ పాలసీ. ఇంకొకటే న్యూట్రల్ పాలసీ. హాకిష్ పాలసీలో ద్రవ్యోల్బణం అదుపే లక్ష్యంగా వడ్డీరేట్లను అధిక స్థాయిల్లోనే ఉంచుతుంది. వడ్డీరేట్లను పెంచడం తప్ప తగ్గించదు. ఇక డోవిష్ పాలసీలో జీడీపీ వృద్ధికి పెద్దపీట వేస్తుంది. మార్కెట్‌లో ద్రవ్య సరఫరా పెరిగేలా, రుణ లభ్యతను పెంచేలా వడ్డీరేట్లను తగ్గిస్తూ ఉంటుంది. కాగా, తదుపరి ద్రవ్యసమీక్ష డిసెంబర్ 4-6.

### 6.5 శాతం వద్దే రెపోరేటు

రెపోరేటును ఈసారి ద్రవ్యసమీక్షలోనూ 6.5 శాతం వద్దే ఉంచుతూ ఆర్బీఐ నిర్ణయం తీసుకున్నది. ఆరుగురు సభ్యులున్న ఎంపీసీలో ఐదుగురు దీన్ని సమర్థించారు. ఇది 10వసారి కావడం గమనార్హం. గత ఏడాది ఫిబ్రవరిలో 6.25 శాతం నుంచి 6.5 శాతానికి మార్చింది. ఆ తర్వాతి నుంచి ఇది అక్కడే ఉన్నది. దీంతో ఆటో, గృహ, కార్పొరేట్, వ్యక్తిగత, ఇతరత్రా రుణాలపై వడ్డీరేట్లూ తగ్గడం లేదు. రెపోరేటు ఆధారంగానే బ్యాంకులు తమ రుణాలపై వడ్డీరేట్లను సవరిస్తాయి.దీంతో ఆర్బీఐ ఆ రేటును తగ్గిస్తే ఆయా రుణాలపై వడ్డీరేట్లూ తగ్గేందుకు ఆస్కారం ఉంటుంది. కరోనాతో పడకేసిన దేశ ఆర్థిక వ్యవస్థను బలపర్చేందుకు వడ్డీరేట్లను బాగా తగ్గించిన ఆర్బీఐ.. ఆ తర్వాత విజృంభించిన ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి పెంచింది. అయితే రాబోయే రోజుల్లో ఆహార ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుందన్న ఆశలు, ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలు ద్రవ్య విధానం మారేందుకు దోహదం చేశాయి.

### ఎన్‌బీఎఫ్‌సీలకు హెచ్చరిక



కొన్ని బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల్లోని ప్రమోటర్లు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నారని, మానుకోకపోతే కఠిన చర్యలు తప్పవని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ సందర్భంగా హెచ్చరించారు. తమ సంస్థలను వేగంగా విస్తరించాలని, అభివృద్ధిపర్చాలని తప్పుడు దారుల్లో వెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చేయడం వల్ల రిస్క్ పెరుగుతుందని సూచించారు.

### రేట్ల తగ్గింపుపై ఇప్పుడే మాట్లాడలేం: దాస్

అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ద్రవ్యోల్బణాన్ని ఎగదోసేలా ఉన్నాయని, కాబట్టి రాబోయే ద్రవ్యసమీక్షల్లో తప్పకుండా కీలక వడ్డీరేట్లు తగ్గుతాయని ఇప్పుడే చెప్పలేని పరిస్థితి అని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. సుదీర్ఘకాలంపాటు కఠిన ద్రవ్యవిధానాన్ని అవలంభించిన ఆర్బీఐ.. తాజా ద్వైమాసిక ద్రవ్యసమీక్షలో దాన్ని వీడుతున్నట్టు ప్రకటించింది.వడ్డీరేట్లపై నిర్ణయంలో ఇకపై 'న్యూట్రల్' పాలసీని అనుసరిస్తామని స్పష్టం చేసింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న ఊహాగానాలు, అంచనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే దాస్ పైవిధంగా స్పందించారు. పరిస్థితులనుబట్టి వడ్డీరేట్ల యథాతథ స్థితి, తగ్గింపులపై నిర్ణయాలుంటాయని తేల్చిచెప్పారు.అయితే ద్రవ్యోల్బణంపై పోరులో ఇప్పటిదాకా ఆర్బీఐ వైఖరి ఏనుగులా సాగిందని, ఇక నుంచి గుర్రం మాదిరి దూకుడుగా ఉంటుందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇదిలావుంటే అధిక వడ్డీరేట్లతో వృద్ధిరేటుకు వచ్చే ముప్పేమీ లేదని దాస్ అన్నారు. గత ఏడాదిన్నర కాలంగా దేశ ఆర్థిక వ్యవస్థలో కార్యకలాపాలు బాగానే సాగుతున్నాయని గుర్తుచేశారు. ఈ ఆర్థిక సంవత్సరం అక్టోబర్-మార్చిలో అంచనాలను మించి వృద్ధిరేటు నమోదవుతుందన్న ఆశాభావాన్ని కనబర్చారు.డిజిటల్ లావాదేవీలకు కిక్కుయూపీఐ లైట్ వ్యాలెట్, యూపీఐ123పే ట్రాన్జాక్షన్స్ పరిమితి పెంపుఆర్టీజీఎస్, నెఫ్ట్ సిస్టమ్స్‌ల్లో కొత్త ఫీచర్‌దేశంలో డిజిటల్ చెల్లింపులను వీలైనంత ఎక్కువగా పెంచాలని చూస్తున్న ఆర్బీఐ.. తాజా ద్రవ్యసమీక్షలో ఆ మేరకు మరిన్ని కీలక నిర్ణయాలను తీసుకున్నది. ఇందులో భాగంగానే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లైట్ వ్యాలెట్‌కున్న పరిమితిని రూ.5,000కు పెంచింది. ప్రస్తుతం ఇది రూ.2,000గానే ఉన్నది. అలాగే ఒక్కో లావాదేవీకున్న పరిమితిని కూడా రూ.1,000కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఇప్పుడిది రూ.500లు మాత్రమే.ఇక యూపీఐ123పేలోనూ ఒక్కో లావాదేవీ పరిమితిని ప్రస్తుతమున్న రూ.5,000ల నుంచి రూ.10,000 పెంచుతున్నట్టు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలియజేశారు. స్మార్ట్‌ఫోన్లను వినియోగించని ఫీచర్ ఫోన్ యూజర్ల కోసం 2022 మార్చిలో యూపీఐ123ని అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడీ సౌకర్యం 12 భాషల్లో అందుబాటులో ఉన్నది. ఇదిలావుంటే రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ సిస్టమ్ (ఆర్టీజీఎస్), నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (నెఫ్ట్) సిస్టమ్స్‌ల్లో బెనిఫీషియరీ అకౌంట్ పేరు కనిపించే వెసులుబాటును తెస్తున్నట్టు దాస్ వెల్లడించారు. వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున వస్తున్న విజ్ఞప్తుల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈసారి వడ్డీరేట్లను తగ్గిస్తే ఈ పండుగ సీజన్‌లో హౌజింగ్ డిమాండ్ పుంజుకొనేది. అటు రియల్ ఎస్టేట్ రంగంలో, ఇటు యావత్తు ఆర్థిక వ్యవస్థలో వృద్ధిరేటును పరుగులు పెట్టించే ఓ మంచి అవకాశాన్ని ఆర్బీఐ చేజార్చుకున్నది.

**-బొమన్ ఇరానీ, క్రెడాయ్ జాతీయ అధ్యక్షుడు**

వృద్ధిరేటు పెరుగుదలను, ద్రవ్యోల్బణం తగ్గుదలను ఆర్బీఐ పాలసీ నిర్ణయాలు ప్రతిబింబిస్తున్నాయి. ద్రవ్య విధాన వైఖరిని ఆర్బీఐ 'న్యూట్రల్'కు మార్చడం వల్ల రాబోయే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు తగ్గేందుకున్న అవకాశాలు పెరిగాయి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com